


VARTHAA SAKSHAMU

RNI.Title Code: APTEL/25/A5153

వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 118 మంగళవారం 29 సెప్టెంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

# పోలీస్ శాఖలో మనసున్న మహారాజు...!





ఆత్మకూరు సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం

పేదరికంలో కష్టపడి చదివి బడుగు బలహీన వర్గాలకు సమన్యాయం చేసే విధంగా పోలీస్ శాఖలో ఉన్నత స్థాయి అధికారిగా పేరు ప్రఖ్యాతలు పొంది ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతూ పోలీస్ శాఖలోనే ప్రత్యేక గౌరవాన్ని దక్కించుకొని క్రిమినల్స్ కు రౌడీలకు దడలు పుట్టించి లా అండ్ ఆర్డర్ ని కాపాడే విధంగా ఎన్నో సేవలు అందించిన ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామంజి నాయక్ అని చెప్పవచ్చు శాంతిభద్రతలపై ప్రత్యేక నిగా ఉంచి నేరగాళ్ల గుండెల్లో సింహ స్వప్నం గా ఉంటూ ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్లో విస్తృతంగా పోలీస్ సేవలు అందించడంతో ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామంజి నాయక్ జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా రెండుసార్లు ప్రతిభ అవార్డులు ప్రశంసలు అందుకున్న డి.ఎస్.పి ఆర్. రామాంజి నాయక్ అని చెప్పవచ్చు కష్టపడి చదివి పేదరికం జయించి ఉన్నత స్థానంలో పోలీస్ శాఖ లోనే అత్యున్నతమైన సేవలు అందించి ప్రజల్లో మర్యాద క్రమశిక్షణ ఆత్మ గౌరవాన్ని కాపాడుకుంటూ ఫ్రెండ్లీ పోలీసులు, అంటూ ప్రజలకు ఎన్నో సేవలు అందించిన ఘనత ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామాంజి నాయక్ దక్కిందని చెప్పవచ్చు. ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్లో చాలెంజిగా ఎన్నో విజయాలను సాధించి విధి నిర్వహణలో రాజీ లేకుండా తన పని తాను చేసుకుంటూ వెళ్తున్నారు. ఈ నేపథ్యంలోనే కొందరు పోలీసు అధికారిపై వ్యక్తిగత పనులకు అడ్డుగా వచ్చారనే నేపముతో అనవసరమైన ఆరోపణలు చేస్తూ మర్యాదగా విధులు నిర్వహిస్తున్న డిఎస్పి పై మచ్చ వేసే విధంగా కొందరు ప్రవర్తిస్తున్న తీరు చెప్పలేని విధంగా ఉంటుంది. ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్లో విధులు నిర్వహించినప్పటి నుండి ఈరోజు వరకు ఆయనకు పోలీస్ శాఖలో ప్రత్యేక గౌరవం దక్కిందని చెప్పవచ్చు. చుట్టూ నల్లమల్ల అడవులు ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో కట్టుదిట్టమైన భద్రతతో ఎన్నో ప్రముఖుల రాజకీయ నాయకుల బహిరంగ సభలు విజయవంతం చేసిన చరిత్ర డి.ఎస్.పి రామంజి నాయక్ దక్కింది, గత సంవత్సరం క్రితం వెలుగోడు పట్టణంలో వినాయక చవితి నిమజ్జనం వేడుకల్లో గందరగోళంగా ఉన్న సమస్యను ఈ సంవత్సరం జరిగిన వినాయక నిమజ్జనం వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో వినాయక నిమజ్జన వేడుకలను నిర్వహించారు. ఇలా చెప్పుకుంటూ పోతే పోలీస్ శాఖ లోనే ఆత్మగౌరవంతో ఎన్నో చాలెంజ్ కేసులను విజయవంతం చేసుకుంటూ విధి నిర్వహణలో ముందుకు వెళ్తున్న నేపథ్యంలో కొందరు డిఎస్పి. రామంజి నాయక్ సేవలకు వ్యతిరేకంగా తప్పుడు ప్రచారాలు చేస్తూ పోలీస్ శాఖ నే తప్పు త్రోవ పట్టించే విధంగా ప్రవర్తిస్తున్న తీరుపై సంచలనంగా మారింది. ఏది ఏమైనప్పటికీ పోలీస్ శాఖలో మచ్చలేని అధికారిగా నిజాయితీగా ఉంటూ నేరగాల గుండెల్లో సింహ స్వప్నంగా పోలీస్ శాఖలో ఉన్నత అధికారుల ఆదేశాలను పాటిస్తూ కేసుల విషయాల్లో ఎక్కడా రాజీ లేకుండా తమదైన శైలిలో పోలీసు శాఖలో ఉన్నత సేవలు అందించిన ఆత్మకూరు డిఎస్పి ఆర్ రామాంజి నాయక్ కు పోలీస్ సబ్ డివిజన్ ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

- ♦ పోలీస్ సబ్ డివిజన్ లో ఉత్తమ సేవ అధికారిగా ప్రశంసలు.
- ♦ మాటల్లో మంచితనం పలకరింపులో ఆత్మీయత.
- ♦ పదిమందికి సహాయం అందించే విధంగా పోలీస్ సేవలు
- ♦ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన పోలీస్ అధికారి.
- ♦ పోలీస్ శాఖ లో ప్రజాసేవలో ఉత్తమ అధికారిగా ప్రత్యేక గుర్తింపు
- ♦ రెండుసార్లు జిల్లా ఉన్నత అధికారులతో సేవ ప్రతిభ అవార్డులు.
- ♦ రాష్ట్రంలో ప్రత్యేక స్థానం దక్కించుకున్న ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్.
- ♦ శాంతి భద్రతల పై ప్రత్యేక చొరవ.
- ♦ ఫిర్యాదు దారుల పై మర్యాదపూర్వకంగా గౌరవించిన డీఎస్పీ.





VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
మంగళవారం 29 సెప్టెంబర్ 2026

# కూటమిపాలనలో.. అర్హులైన లబ్ధిదారులకు సొంత ఇంటి కల నెరవేరుస్తాం







- శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి
- గృహాలు మంజూరైన లబ్ధిదారులకు వర్క్ ఆర్డర్లు పంపిణీ
- ప్రతి నిరుపేద కుటుంబానికి ఇంటి నిర్మాణం పనులకు అవకాశం కల్పిస్తా

ఆత్మకూరు సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం

శ్రీశైలం నియోజకవర్గంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చే విధంగా కూటమి ప్రభుత్వ పాలన పనిచేస్తుందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు సోమవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం పనులు చేపట్టేందుకు వర్క్ ఆర్డర్ కాపీలను పంపిణీ చేశారు ముందుగా ఎమ్మెల్యేను ఆత్మకూరు గృహ నిర్మాణ శాఖ అధికారులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికారు ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ బేబీ పూల పుష్పంతో ఆహ్వానించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం లో ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులను గుర్తించి ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణం పనులు చేపట్టే విధంగా అవకాశం కల్పిస్తామని తెలియజేశారు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకాలను నిరుపేద ప్రజలకు అందించే విధంగా తమ వంతు కృషి చేస్తానని వివరించారు త్వరలోనే జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజాసేవ చేసే నాయకులను గుర్తించి ప్రజలు తమ అభిమానాన్ని చాటుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణక శాఖ డీఈ, ఏఈ ఉమామహేశ్వర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర నాయక్, పుల్లయ్య, సుబ్బలక్ష్మి, డేటా ఆపరేటర్, సాయి, టిడిపి పార్టీ సీనియర్ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు భద్రతా కవచం

- కలెక్టరేట్, హెలిప్యాడ్, పరిసరాల్లో భద్రతా ఏర్పాట్ల పరిశీలన.
- కలెక్టర్, సీపీ, సీఎం భద్రతా అధికారుల సమీక్ష.
- సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశం.

సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం :

నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఈ నెల 30న కరీంనగర్‌కు రానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. సీఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించేందు కు జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ సమన్వయంతో ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, సీఎం భద్రతా అధికారులు నూతన కలెక్టరేట్ ప్రాంగణాన్ని పరిశీలించారు. కలెక్టరేట్ ప్రాంగ ణంలోని హెలిప్యాడ్, తెలంగాణ తల్లి విగ్రహం, నూతన కలెక్టరేట్ భవనం, సమావేశ మందిరం, జిల్లా కలెక్టర్ నూతన చాంబర్, పరిసర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ సిపి, సీఎం భద్రతా అధికారులు పరిశీలి ంచారు. ముఖ్యమంత్రి రాక, కార్యక్రమాల నిర్వహణ, కాన్వాయ్ రాకపోకలు, తిరుగు ప్రయాణం వరకు చేపట్టాల్సిన భద్రతా చర్యలను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో భద్రత, ప్రోటోకాల్, ఇతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ముందు నిర్వహించే అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజన్ సమీక్షలో భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు, హెలిప్యాడ్, సీఎం కాన్వాయ్ వెళ్లే మార్గం, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, అత్యవసర వైద్య సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ప్రోటోకాల్ తదితర అంశాలను సమీక్షించారు. సీఎం పర్యటించే ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. సమావేశం లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ సీఎం పర్యటన నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమన్వయంతో తూచా తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. నిర్దిష్ట సమయంలోగా ఏర్పాట్లను పూర్తి చేసి, ప్రతి అంశాన్ని పరిశీలించి ధ్రువీకరించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలు, నిర్లక్ష్యానికి




తావులేకుండా అప్రమత్తంగా పనిచేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరి ంచారు.ప్రత్యేకంగా రోడ్లు--భవనాలు, అటవీ, విద్యుత్, ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ తదితర శాఖల సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కేటాయించిన బాధ్యతలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హెలిప్యాడ్ వద్ద సీఎం స్వాగతం నుంచి తిరిగి హెలికాప్టర్ బయలుదేరే వరకు ప్రతి దశలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. సీఎం కాన్వాయ్, గౌరవ వందనం, భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికా రులకు దిశానిర్దేశం చేశారు. విధులు కేటాయించిన రోప్ సిబ్బంది, రూట్ అధికారులు ప్రత్యేక అప్రమ త్తతతో ఉండాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో భారీ కేడ్లు ఏర్పాటు చేయడంతోపాటు పార్కింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పోలీసు సిబ్బందికి సహకరిస్తూ సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో షర్మిల, సీఎంవో ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ అధికారులు ఎస్పీ రామచందర్‌రావు, డీఎస్పీలు దుర్యేటి రఘు చందర్, శ్యామ్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బాలికలను చదివిద్దాం- రక్షిద్దాం





సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం :

బాలికల విద్య, రక్షణ, పోషకాహారం, మహిళా సాధికారతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధులు పేర్కొన్నారు. సోమవారం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోదాడలో 'బేటీ బచావో.. బేటీ పడావో' కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా మహిళా సాధికారత కేంద్రం, సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత మిషన్ కోఆర్డినేటర్లు చైతన్య, భవ్య, వినోద్ పాల్గొని బాలిక లకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. బాలికలను చదివించడం ద్వారా సమాజ అభివృద్ధికి దోహదపడవచ్చని, బాలికల హక్కులు, విద్య, ఆరో గ్యం, పోషకాహారం, రక్షణతో పాటు మహిళా సాధి కారత ప్రాధాన్యాన్ని వివరించారు.'బాలికలను చదివి ద్దాం.. బాలికలను రక్షిద్దాం' అనే సందేశంతో బాలిక లు తమ విద్యను కొనసాగిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. బాలికల పట్ల వివక్షకు తావులేకుండా సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత కుటుంబంతో పాటు సమాజంపైనా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు డి. మార్కండేయ, ఉపాధ్యా యులు వీరబ్రహ్మాచారి, ఎస్.కె. ఖాజామియా, పద్మ, రమాదేవి, పద్మావతి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఘనంగా షహీద్ భగత్ సింగ్ జయంతి వేడుకలు



సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం:

షహీద్ భగత్ సింగ్ ఆశయాలు నేటి యువతరానికి మార్గదర్శకం అని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ లో భగత్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నగరలోని తీగలగుట్టపల్లి మేయర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకల్లో మేయర్ కొలగాని శ్రీనివాస్ భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాతృభూమి విముక్తి కోసం భగత్ సింగ్ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మాతృభూమి విముక్తి కోసం పోరాడిన గొప్ప వీరుడు షహీద్ భగత్ సింగ్ అన్నారు. చిన్న వయస్సులోనే దేశ స్వాతంత్ర్యం కోసం ఊపిరి వదిలిన మహోన్నత వ్యక్తి భగత్ సింగ్ అని కొనియాడారు. ఆయన త్యాగం, దేశభక్తి ఎంతోమందికి ప్రేరణగా నిలిచాయని పేర్కొన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాధంతో దేశ యువతలో స్వాతంత్ర్య ఆంక్షను రగిలించిన గొప్ప పోరాట యోదుడన్నారు. 23 సంవత్సరాల వయస్సులోనే మాతృభూమి విముక్తి కొసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమైందన్నారు. నేటి యువత భగత్ సింగ్ చూపిన మార్గంలో నడుస్తూ దేశాభివృద్ధికి, సమాజ సేవకు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నిఫా రాష్ట్ర కో ఆర్డినేటర్ కే.యాదవ రాజు, బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవి స్కూల్‌లో భగత్ సింగ్ జయంతి వేడుకలు



సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం :

భారత స్వాతంత్ర్య ఉద్యమంలో తన ధైర్యసాహసాలతో, దేశభక్తితో యువతకు స్ఫూర్తిగా నిలిచిన అమరవీరుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా పెద్దపల్లి భూమ్‌నగర్‌లోని వాసవి స్కూల్ చైర్మన్ పాంపాటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో భగత్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ పాంపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులకు భగత్ సింగ్ జీవితం, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర, దేశం కోసం చేసిన త్యాగం గురించి వివరించారు. చిన్న వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన భగత్ సింగ్ ధైర్యం, దేశభక్తి, త్యాగానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు.1907 సెప్టెంబర్ 28 న జన్మించిన ఆయన భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించాలనే లక్ష్యంతో యువకుడి గానే స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఆయనను 23 మార్చి 1931న ఉరిశిక్ష అమలు చేశారన్నారు. ఆయన త్యాగం భారత స్వాతంత్ర్య చరిత్రలో చిరస్మరణీ యంగా నిలిచిందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాల ద్వారా భగత్ సింగ్‌కు నివాళులు అర్పించారు. భగత్ సింగ్ జీవితం నుంచి స్ఫూర్తి పొంది విద్యార్థులు దేశాన్ని ప్రేమిస్తూ, క్రమశి క్షణతో, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పాంపాటి శ్రీకాంత్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వాసవి స్కూల్ చైర్మన్ పాంపాటి శ్రీకాంత్, ఉపాధ్యాయులు మానస, కృష్ణవేణి, సమ్రీన్, అంజలి, ప్రిన్సీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరెంట్ ఆలస్యం పై ఆగ్రహం-విద్యుత్ ఉద్యోగిపై కర్రతో దాడి



సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం :

హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ ఉద్యోగిపై వినియోగదారుడు దాడికి పాల్పడ్డాడు. పోచమ్మబాగ్‌కు చెందిన శివ ఇంట్లో కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో విద్యుత్ అధికా రులకు ఫిర్యాదు చేశాడు. అయితే ఇతర పనుల్లో అధికారులు ఉండటంతో సమస్య పరిష్కారంలో కొంత ఆలస్యం జరిగింది. పలుమార్లు ఫోన్ చేసినా సమస్య పరిష్కారం కాలేదని శివ ఆగ్రహం వ్యక్తం చేశాడు.ఈ క్రమంలో సరూర్‌నగర్ విద్యుత్ ఏఈ కార్యాలయానికి వెళ్లిన శివ అక్కడ ఆపరేటర్‌తో వాగ్వాదానికి దిగాడు. విషయం తెలుసుకున్న ఏఈతో పాటు విద్యుత్ ఉద్యోగి రాజిరెడ్డి అక్కడికి చేరుకుని సమస్యను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో శివ ఆగ్రహంతో రాజిరెడ్డిని దూషిస్తూ అక్కడే ఉన్న కర్రతో దాడి చేశాడు. దాడిలో రాజిరెడ్డికి గాయాలయ్యాయి. దీంతో బాధితుడు సరూర్‌నగర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# సంపాదకీయం

## మనువు... రాజకీయ బలిపశువు



'రాజకీయాల్లో నినాదాలే ఉంటాయి, విధానాలు ఉండవు' అని ఎస్.జైపాల్‌రెడ్డి ఒక సందర్భంలో అన్నారు. పైగా, ఆ మాట తనది కాదని తన రాజకీయ గురువు నీలం సంజీవరెడ్డి తమిళనాడులోని ఆవడిలో 1955లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో పాల్గొన్న తెలుగు ప్రతినిధులతో చెప్పినది అని వివరించారు. నాడు సంజీవరెడ్డి అన్న మాట నిజమేనని అన్ని పార్టీలూ నేటివరకూ నిరూపిస్తూనే ఉన్నాయి. నినాదానికి పెద్దపీట వేసే రాజకీయంలో భాగమే నేడు రాజకీయ ప్రసంగాలలో వినిపిస్తున్న మనువు, మనుస్మృతి, మనువాదం, మనువాదులు అనే పదాలు. 1990లలో కాన్షీరామ్ బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ప్రారంభించినప్పుడు ఎంచుకున్న 'మనువాదులు' అనే పదం ఆ పార్టీని మాయవతి నాయకత్వంలో యూపీలో అధికారంలోకి వచ్చేలా చేసింది. అది నినాదమే కానీ విధానపరంగా ఏమీ మార్పు తీసుకురానిదని అర్థమైన తర్వాత బీఎస్పీకి దూరంగా జరిగారు యూపీ ఓటర్లు. ఇప్పుడు యూపీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ మనువు, మనుస్మృతి పదాలను కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ అందిపుచ్చుకున్నారు. మనువు, ఆయన రాసిన స్మృతి వల్ల హిందూ మహిళలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని, మహిళా సాధికారత కోసం మనువాదాన్ని అంతం చేయాలని రాహుల్ పిలుపు ఇస్తున్నారు. రాహుల్ సహా మనువాదం అనే దానిని రాజకీయ ఆయుధంగా వాడుకుంటున్న ఏ నాయకుడు కూడా మనువు ఏ కాలం వాడో స్పష్టంగా చెప్పలేదు. మనుస్మృతిని నిరసిస్తూ, మహిళా సాధికారత గురించి రాహుల్ గాంధీ ప్రసంగాలు చేస్తున్న సమయంలోనే, ఆయన పార్టీ అధికారంలో ఉన్న కేరళంకు చెందిన ఇస్లామిక్ పండితుడు కాంతాపురం అబూబకర్ ముస్లియార్ 'మహిళలు ఇంటి గడప దాటి బయటకు రాకూడదని, అదే ఖురాన్‌లో ఉంది' అని ప్రకటించాడు. ఆ ఇద్దరు నేతల ప్రకటనలు, ఖురాన్--మనుస్మృతులను పోలుస్తూ వర్గీస్ జార్జ్ సెప్టెంబర్ 6న 'ది హిందూ' పత్రికలో ఒక వ్యాసం రాశాడు. అందులో మనుస్మృతి క్రీ.పూ 2వ శతాబ్దం నుంచి క్రీ.శ 3వ శతాబ్దం మధ్యలో రాశారని అన్నాడు. అంటే దాదాపు రెండు వేల సంవత్సరాల క్రితం నివసించినవాడు మనువు అని అర్థమవుతోంది. అయితే మనువు ఏ ప్రాంతంలో నివసించాడు? ఆయన పురాణపురుషుడా లేక చారిత్రక పురుషుడా? ఋషియా లేక పాలకుడా? అనే విషయాలకు మనువును సామాజిక శత్రువుగా చిత్రీకరించిన వారెవ్వరూ స్పష్టత నివ్వటం లేదు. సరే, మనువు ఉన్నాడు, ఆయన ఒక స్మృతి రాశాడు అని అంగీకరిద్దాం. మన దేశంలో మరో 18 స్మృతులు ఉన్నాయి. ఒక్కొక్కరూ వారికి తోచిన విధంగా స్మృతులను రాశారు. మనువు సామాజిక అంశాలను స్పృశిస్తూ తన స్మృతి రాశాడని అంగీకరిద్దాం. మనువు వల్ల నిచ్చెనమెట్ల కుల వ్యవస్థ ఏర్పడిందని, అంటరానితనం ఆయన సృష్టించిందేనని నిందిస్తుంటారు. అది కూడా మనువు చేసిన సామాజిక ద్రోహం అని అంగీకరిద్దాం. అయితే ఆ మనుస్మృతిని అమలు చేసిందెవరు? దానిని రాసి, అమలు చేయించగలిగిన శక్తి మనువుకు ఉన్నదా? మనుస్మృతిని నేటి రాజ్యాంగంతో పోల్చి చూద్దాం. అంబేద్కర్ ఆధ్వర్యంలోని ఒక కమిటీ భారత రాజ్యాంగ రచన చేసింది. రాజ్యాంగసభ డా. బి.ఆర్ అంబేద్కర్‌ను రాజ్యాంగ రచనకు నియమించకపోతే, ఆయన ఆ రచనకు పూనుకునేవాడు కాదు. రాజ్యాంగ రచన పూర్తి చేసినా దానిని అమలు చేసే అధికారం అంబేద్కర్‌కు లేదు. అది పార్లమెంట్‌కే ఉంది. ఆ పార్లమెంట్‌కు ఎన్నికైన ప్రజాప్రతినిధులు, వారి ద్వారా ఏర్పడిన ప్రభుత్వమే రాజ్యాంగంలోని అంశాలను అమలు చెయ్యగలవు. అలాగే మనువు చేత ఆ స్మృతి రాయించిందెవరు? ఆ స్మృతిలోని అంశాలను అమలు చేయించిన పాలకుడు ఎవరు? ఏదో ఒక ప్రాంతానికి చెందిన వ్యక్తి రాసిన 'మనుస్మృతి' దేశమంతటా ఎలా, ఎందుకు అమలు అయింది? మనుస్మృతి క్రీస్తు పూర్వం రెండో శతాబ్దం నుంచి క్రీస్తుశకం మూడో శతాబ్దం మధ్యలో రాసిన మాట నిజమైతే అది మన దేశంలో బౌద్ధ మతం విస్తృతమవుతున్న సమయం. అశోక చక్రవర్తి సహితం బౌద్ధం అనుసరించిన కాలం అది. గౌతమ బుద్ధుడు హైందవ సమాజంలోని ఎన్నో అంశాలను విమర్శించి తన కొత్త మార్గం ప్రజలకు పరిచయం చేశాడు. కానీ బుద్ధుడు నిరసించిన అంశాలలో అంటరానితనం అనేది ఎక్కడా కనిపించదు. వారి రాతల ప్రకారం భారతదేశమనేది ఏ ఒక్క కాలంలో కూడా ఒక రాజవంశ పాలనలో లేదు. ఏ ప్రాంతాన్ని ఎవరు జయించుకుంటే అది వారి పాలనలో ఉంది. అటువంటప్పుడు దేశంలోని అన్ని ప్రాంతాలలో మనుస్మృతి ఎలా అమలవుతుంది? మన దేశ దక్షిణ భాగమైన తమిళ ప్రాంతాలు ఉత్తర భారతదేశ వంశాల పాలనలో ఎన్నడూ లేవు. కాబట్టి మనుస్మృతి అమలు ఈ ప్రాంతంలో జరిగే అవకాశం లేదు. కానీ మనుస్మృతికి వ్యతిరేకంగా రాజకీయ ఉద్యమాలు తీవ్రంగా నడిచింది తమిళ ప్రాంతంలోనే. భారతదేశం వైవిధ్యభరితమైనది.

## నంద్యాల జిల్లాలో మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియ ప్రారంభం

**- జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవి కుమార్**

ఆత్మకూరు సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం

నంద్యాల జిల్లా పరిధిలో మద్యం దుకాణాల ఎంపిక, లైసెన్సుల రెన్యూవల్ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతోందని జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ వెల్లడించారు. సోమవారం పట్టణంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.

**రాష్ట్రంలోనే అత్యధికంగా 80% రెన్యూవల్స్:**

జిల్లా వ్యాప్తంగా ఉన్న 7 ఎక్సైజ్ స్టేషన్ల (నంద్యాల, ఆళ్లగడ్డ, కోవెలకుంట్ల, బనగానపల్లి, డోన్, నందికొట్కూరు, ఆత్మకూరు) పరిధిలో మొత్తం 21 బార్ షాపులు, 113 మద్యం దుకాణాలు ఉన్నాయని తెలిపారు. గెజిట్ నోటిఫికేషన్ నెం. 151 ప్రకారం చేపట్టిన రెన్యూవల్ ప్రక్రియకు విశేష స్పందన లభించిందని, రాష్ట్రంలోనే అత్యధికంగా దాదాపు 80 శాతం మంది డీలర్లు తమ లైసెన్సులను రెన్యూవల్ చేసుకున్నారని చెప్పారు. మొత్తం 113 మద్యం దుకాణాలకు గాను 89 దుకాణాలు ఇప్పటికే రెన్యూవల్ అయ్యాయని, కేవలం 24 దుకాణాలు మాత్రమే




మిగిలాయని వివరించారు. ఈ సమావేశంలో ఆత్మకూరు ఎక్సైజ్ సీఐ మోహన్ రెడ్డి, నందికొట్కూరు ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం..!

**- దోమలు ఫుల్... ఫాగింగ్ నిల్**
**- గ్రామాల వైపు తొంగి చూడని ప్రత్యేక అధికారులు**

బండి ఆత్మకూరు సెప్టెంబర్ 28 వార్తా సాక్ష్యం.

బండి ఆత్మకూరు మండలంలో అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు అవస్థలు పడవలసిన దుస్థితి ఏర్పడింది. గ్రామాల్లో అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో పారిశుధ్యం పడకేసింది. చాలా గ్రామాల్లో డ్రైనేజీ పూడికతీత పనులు చేపట్టక పోవడంతో రోడ్లపైకి మురుగునీరు ప్రవహిస్తుంది. గత వారం రోజులు గా వర్షాలు కురిసి డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో చాలా కాలనీలో నీరు నిల్వ ఉండడంతో దోమలకు ఆవాసాలుగా మారాయి. దీంతో గ్రామాల్లో దోమల బెడద ఎక్కువైంది. దోమకాటుతో ఇప్పటికే గ్రామాల్లో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. గ్రామాల్లో దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయాలి. దోమల నివారణ కోసం ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి ప్రతి గ్రామ పంచాయతీకి ఫాగింగ్ యంత్రాలను కేటాయించింది. అధికారులు వీటిని ఉపయోగించకపోవడంతో పంచాయతీ కార్యాలయాల్లో మూలనపడి చిలుము పట్టాయి. గ్రామపంచాయతీ అధికారులు మాత్రం వస్తున్నామ పోతున్నామా అన్నట్లుగా గ్రామాల్లోని పారిశుద్ధ్య పనులను గాలికి వదిలేశారు. సర్పంచుల



పదవీకాలం ముగిసిన తర్వాత ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ప్రత్యేక అధికారిని ప్రభుత్వం నియమించింది. కానీ ఏ గ్రామంలో కూడా ప్రత్యేక అధికారి తొంగి చూసిన దాఖలాలు కనిపించడం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామ మండల ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లోపంతో గ్రామాల్లో ఉండే అధికారులు కూడా తమను అడిగే వారు లేరని పారిశుద్ధ్య పనులను పట్టించుకోకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. జిల్లా కేంద్రం కూత వేటు దూరంలో ఉన్న జిల్లా పంచాయతీ అధికారులు కూడా పర్యవేక్షణ చేయకపోవడం బాధాకరం. గ్రామాల్లో చెత్త సేకరణ కేంద్రాల నిర్వహణ లేకపోవడంతో పారిశుద్ధ్య కార్మికులు కూడా గ్రామాల్లో సేకరించిన చెత్తాచెదారాన్ని గ్రామ శివారులో కుప్పలు కుప్పలుగా పడేస్తున్నారు. దీంతో గ్రామ శివారులో ఉండే చెత్తకుప్పల వద్ద పందుల సైర్య విహారం ఎక్కువైంది.



లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టిన చెత్త సేకరణ కేంద్రాలు కూడా మూలనపడ్డాయి. ఒకవైపు చెత్త సేకరణ కేంద్రాల ద్వారా సంపద సృష్టించి ఆదాయం పెంచుకోవాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్న బండి ఆత్మకూరు మండలంలో ఏ ఒక్క చెత్త సేకరణ కేంద్రంలో నుండి సంపద సృష్టించిన దాఖలాలు లేవు. బండి ఆత్మకూరు మండలంలో పంచాయతీ వ్యవస్థ నిద్రావస్థలో ఉందనడానికి గ్రామాల్లో దర్శనమిచ్చే చెత్త కుప్పలు, రోడ్లపైకి ప్రవేశిస్తున్న మురుగు నీరు, మూలనపడ్డ చిత్త సేకరణ కేంద్రాలే సాక్షాలు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, ముఖ్యంగా దోమల నివారణ చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పదవి నుండి తప్పించాలి

బండి ఆత్మకూరు సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం.

దబండి ఆత్మకూరు మండలంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుండి తొలగించాలని సర్ ప్రక్రియ నిలిపివేయాలని సర్ ప్రక్రియలో ఓట్లు కోల్పోయిన వారందరికీ ఓటు హక్కు కల్పించాలని బండి ఆత్మకూరు బస్టాండ్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు రత్నమయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి డేవిడ్ ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు. సిఐటియు మండల కార్యదర్శి రాజు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామచంద్రుడు. లు మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్ బిజెపి. పార్టీ ఏజెంట్ లాగా పని చేస్తుంది. ముగ్గురు కమీషన్ సభ్యులు ఉండగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని దేశంలో 13 కోట్లు రాష్ట్రంలో 30 లక్షల ఓట్లను తొలగించడానికి కుట్ర చేసిన జ్ఞానేశ్ కుమార్ తొలగించి ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడాలని. జన్. జి ఉద్యమంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన యువత ఓటు హక్కు కల్పించడానికి ఫారం 6 అనేక మార్పులు చేసి ఓటు హక్కు కోల్పోవడానికి ఆటంకాలు కలిగించారని. సార్ ప్రక్రియలో ఓట్లు కోల్పోయిన అందరికీ ఓటు హక్కు కల్పించాలని సుప్రీం కోర్టు సూచించిన



సభ్యులతో కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు చెన్నయ్య యువజన సంఘం నాయకులు రాముడు సురేష్. కెవిపిఎస్ నాయకుడు . ఏసేపు ముస్లిం మైనార్టీ మహమ్మద్ అలీ తదితరుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.

## బాబు గారు... మా గోడు ఆలకించండి...!

బండి ఆత్మకూర్ సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం

రెండేళ్లు గడిచినా సమస్యలు పరిష్కారం కాలేదంటూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట 13వ రోజు కొనసాగుతున్న వీఆర్ఏల సమ్మె లో భాగంగా వీఆర్ఏలు అందరు అర్ధ నగ్న ప్రదర్శనతో దీక్ష చేపట్టారు. హామీలు ఇచ్చారు.. అధికారంలోకి వచ్చారు.. రెండేళ్లు గడిచాయి.. కానీ వీఆర్ఏల సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే! తమను పట్టించుకునే నాథుడే లేడంటూ గ్రామ రెవెన్యూ సహాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు నిరవధిక సమ్మె నిర్వహిస్తూ ప్రభుత్వ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. వేతన పెంపు లేదు.. పదోన్నతులు లేవు.. సమస్యలకు శాశ్వత పరిష్కారం లేదు.. మరి తమ బతుకులు ఎలా సాగించాలంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. వీఆర్ఏల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు . పెద్దన్న, నంద్యాల జిల్లా అధ్యక్షుడు, నారాయణ, బండి ఆత్మకూరు మండల అధ్యక్షుడు శేషు, మాట్లాడుతూ.. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతోనే సమ్మెకు దిగాల్సి వచ్చిందని అన్నారు. తెలంగాణ తరహాలో పే స్కేల్ అమలు చేయాలని, అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించుకోవడం, కూడా భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పని మాత్రం పెరుగుతోంది.. జీతం మాత్రం పెరగడం లేదని మండిపడ్డారు.



"హామీలతో మా కడుపులు నిండవు.. మా కుటుంబాలు బతకాలంటే న్యాయమైన వేతనం, పదోన్నతులు కావాలి" అంటూ వీఆర్ఏలు ప్రభుత్వాన్ని నిలదీశారు. తమ ప్రధాన డిమాండ్ల పై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వీఆర్ఏ జేఏసీ నాయకులు హెచ్చరించారు.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A9153
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

ఆత్మకూరు సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం

ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బైర్లుటి చెంచుగూడెంలో సోమవారం రేబిస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి జి.పవన్ కుమార్ మాట్లాడుతూ, కుక్కలు మరియు ఇతర జంతువుల కాటు ద్వారా రేబిస్ వ్యాధి వ్యాపిస్తుందని తెలిపారు. జంతువు కరిచిన వెంటనే గాయాన్ని సబ్బు మరియు నీటితో 15 నిమిషాలు శుభ్రంగా కడిగి, వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలని సూచించారు.జంతువుల కాటు తర్వాత అవసరమైన యాంటీ రేబిస్ టీకాలు ప్రభుత్వ ఆసుపత్రులు మరియు ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని, ప్రజలకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. వైద్యుల సూచన మేరకు టీకా కోర్సును పూర్తిగా తీసుకోవాలని సూచించారు. గాయం పై నూనె, పసుపు, మట్టి వంటి పదార్థాలు వేయకూడదని, చిన్న గీతలు లేదా కాట్లను కూడా నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. పెంపుడు కుక్కలకు క్రమం తప్పకుండా రేబిస్ టీకాలు వేయించాలని ప్రజలకు సూచించారు. "రేబిస్ నివారించవచ్చు – జాగ్రత్తే రక్షణ" అనే సందేశంతో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో, స్టాఫ్ నర్స్ తులసి, ల్యాబ్ టెక్నీషియన్ సోమేశ్వరి, శ్యామేశ్వరితో పాటు బైర్లుటి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# చెప్పే మాటలకన్నా.. చేసే చేతలే మిన్న..!

– సంకల్పం తీసుకున్న మూడో రోజే గోమాత సేవలో గుజ్జుల గౌరీశ్వర నాయుడు

కర్నూలు సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం

గోమాత సంరక్షణ సంకల్పంతో ముందుకు సాగుతున్న గుజ్జుల గౌరీశ్వర నాయుడు సంకల్పం తీసుకున్న మూడో రోజునే నందికొట్కూరు సమీపం లోని మిడ్తూరు రోడ్డులో అల్వాల కిషోర్ కుమార్ నిర్వహిస్తున్న శ్రీకృష్ణ గోశాలను సందర్శించి గోమాతలకు దాణా పెట్టి సేవ చేశారు. ఈ సందర్భంగా గుజ్జుల గౌరీశ్వర నాయుడు కుటుంబ సభ్యులు, నితీష్ మెడికల్ షాపు యజమాని మాలే రాజేష్ దంపతులు, గోశాల నిర్వాహకులు అల్వాల కిషోర్ కుమార్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో గోమాతలకు పూజలు నిర్వహించారు. గోమాత సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుజ్జుల గౌరీశ్వర నాయుడు అన్నారు.



గోశాల నిర్వాహకులు అల్వాల కిషోర్ కుమార్ మాట్లాడుతూ, అవసరమైన చిన్నారులకు ఉచితంగా ఆవుపాలు అందించడంతో పాటు, ఆవులను పెంచు కోవాలనే ఆసక్తి ఉన్న రైతులు, పశుపోషకులకు ఉచితంగా ఆవులు అందించబడునని తెలిపారు. పండుగలు, పుణ్యదినాల్లో అవసరమైన వారికి గోమయం, గోమూత్రం ఉచితంగా పంపిణీ చేస్తామని వెల్లడించారు.





# నవయుగ వైతాళికుడు గుర్రం జాషువా

– సామాజిక సమానత్వం, మానవతా విలువలకు జాషువా సాహిత్యం స్ఫూర్తిదాయకం

– న్యాయవాది కోడి మోహన్ రావు

మార్కాపురం సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం

తెలుగు సాహిత్యంలో సామాజిక చైతన్యానికి, సమానత్వ భావనకు, మానవతా విలువలకు తన రచనల ద్వారా బలమైన స్వరం వినిపించిన మహాకవి గుర్రం జాషువా అని పలువురు సాహితీవేత్తలు, సామాజిక కార్యకర్తలు పేర్కొన్నారు. గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆయన సాహిత్య సేవలను కోడి మోహన్ రావు స్మరించుకున్నారు. అణగారిన వర్గాల జీవితాల్లోని వేదనను, సామాజిక అసమానతలను తన కవిత్వంలో ప్రతిబింబించిన జాషువా, కుల వివక్షకు వ్యతిరేకంగా మానవ గౌరవాన్ని కవిత్వం ద్వారా చాటిచెప్పారు. ఆయన రచనలు సమాజంలో మార్పు, సమానత్వం, సోదరభావం పట్ల ఆలోచనలను రేకెత్తించాయి. 'గబ్బిలం', 'ఫిరదౌసి', 'క్రీస్తు చరిత్ర' వంటి రచనల ద్వారా జాషువా తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. ముఖ్యంగా 'గబ్బిలం'లో సామాజిక వివక్షకు గురైన మనిషి ఆవేదనను శక్తివంతంగా వ్యక్తీకరించారు. ఆయన కవిత్వంలో సామాజిక న్యాయం, మానవత్వం, ఆత్మగౌరవం ప్రధాన అంశాలుగా కనిపిస్తాయి. జాషువా కేవలం ఒక కవి మాత్రమే కాకుండా సామాజిక చైతన్యాన్ని మేల్కొలిపిన నవయుగ వైతాళికుడు అని పలువురు కొనియాడారు. నేటి యువత జాషువా సాహిత్యాన్ని అధ్యయనం చేసి, ఆయన ఆశయాలను సమాజంలో సమానత్వం మరియు మానవతా విలువల పెంపొందింపునకు ఉపయోగించు కోవాలని న్యాయవాది కోడి మోహన్ రావు పిలుపునిచ్చారు. జాషువా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



# భగత్ సింగ్ ఆశయాలను సాధిస్తాం

– ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం

నందికొట్కూరు సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం



కామ్రేడ్ షాహిద్ భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (విజృంభణ) ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో భగత్ సింగ్ 119 జయంతి వేడుకలను నిర్వహించారు ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సమావేశానికి అధ్యక్షత జిల్లా కో-కన్వీనర్ జగదీష్ వహించగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి కే.ఆది మాట్లాడుతూ కామ్రేడ్ భగత్ సింగ్ చిన్న వయసునుండే స్వతంత్ర భావాలు కలిగిన వ్యక్తిగా ఉండి స్వతంత్ర ఉద్యమంలో తనదైన ముద్ర వేసుకున్న చిరస్మరణీయుడు అని కొనియాడారు 21 సంవత్సరాల వయస్సు లో స్వతంత్ర ఉద్యమంలో భాగంగా పార్లమెంటుపై పొగ బాంబు వేసి తన నిరసనను తెలియజేసిన అమరుడు కామ్రేడ్ షాహిద్ భగత్ సింగ్ అని వారు కొనియాడారు బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను నిర్బంధించి క్షమాభిక్ష కోరుకొని బ్రిటిష్ ప్రభుత్వం చెబితే క్షమాభిక్షను నిరాకరించి ఉరికంబాన్ని ముద్దాడిన వీరుడు కామ్రేడ్ షాహిద్ భగత్ సింగ్ అని వారన్నారు. భగత్ సింగ్ ఆశయ సాధనలో భాగంగా విద్యా,ఉపాధి సమస్యలపై పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామన్న ప్రభుత్వాలు చేతులెత్తేశాయని అరకొర ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తుందని వారు అన్నారు ఖాళీగా ఉన్న 12, కానిస్టేబుల్ పోస్టులు విడుదల చేయాలని రాష్ట్రంలో 17వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయని దానికోసం ప్రభుత్వం కనీసం10వేల టీచర్ పోస్టులతో డీఎస్సీ విడుదల చేయాలని రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను ఏపీపీఎస్సీ ద్వారా విడుదల చేయాలని వారు తెలియజేశారు లేకపోతే రాష్ట్రంలో మరో GEN-Z ఉద్యమాన్ని ప్రభుత్వాలు చవిచూస్తాయని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు శ్యాం నాయక్, అంజి డివిజన్ నాయకులు అజయ్,యశ్వంత్, శశిధర్ శివాజీఆది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణి వారోత్సవాల్లో ఆటల పోటీల సందడి

– గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యానికి ప్రోత్సాహం

– అటవీ శాఖ అధికారి నసీర్జా

బండి ఆత్మకూర్ సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం



అడవుల సంరక్షణ మన బాధ్యత, అందులో ఉండే వన్యప్రాణుల సంరక్షణ కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని బండి ఆత్మకూర్ అటవీశాఖ అధికారి నసీర్జా అన్నారు. ఈ మేరకు వన్యప్రాణి వారోత్సవాలలో భాగంగా జిల్లా అటవీ శాఖ అధికారి డాక్టర్ చైతన్య కుమార్ రెడ్డి ఐఎఫ్ఎస్ ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు మండలంలో ప్రభాస్ విద్యాసంస్థల యందు బండి ఆత్మకూరు అటవీశాఖ అధికారి నసీర్జా ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నసీర్జా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ మూడు నాలుగో తేదీలలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. పోటీలలో పాల్గొనేవారు ఈనెల 30వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు బండి ఆత్మకూర్ అటవీశాఖ కార్యాలయం నందు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. పోటీలలో గెలుపొందిన ప్రథమ విజేతకు పదివేల రూపాయల బహుమతి, ద్వితీయ బహుమతి 5000 రూపాయలను అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత క్రీడాకారులు వినియోగించుకుని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించుకోవాలని సూచించారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



బనగానపల్లె, సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం

బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన యోధుడు భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలో భారత స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడైన భగత్ సింగ్ 119 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి భగత్ సింగ్ స్టూడెంట్స్ యూత్ టీం నంద్యాల జిల్లా కార్యదర్శి చందు, బిజెపి నాయకులు శివకృష్ణ యాదవ్, కొలిమిగుండ్ల మండలం జనసేన పార్టీ నాయకుడు పృధ్వీరాజ్‌లు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజవాదులను గడగడలాడించిన యోధుడు సర్దార్ భగత్ సింగ్ అన్నారు. నేటితరం యువతకి స్ఫూర్తిదాయకమన్నారు. భగత్ సింగ్ అడుగుజాడల్లో యువత నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు హరికృష్ణ గౌడ్ , ఏబీవీపీ జాయింట్ సెక్రెటరీ దివాకర్, సహాయ కార్యదర్శి మధు కృష్ణ, శ్రావణ్, సుదర్శ, వలి, మధు కృష్ణ, సాయి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## యాగంటి దేవస్థానానికి విరాళం



బనగానపల్లె , సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం

మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీయాగంటి శ్రీమామహేశ్వర స్వామి దేవస్థానానికి బనగానపల్లె పట్టణానికి చెందిన ఆర్.సుబ్బారెడ్డి రూ.10,120/- విరాళంగా ఆలయ చైర్మన్ బండి మౌళీశ్వర రెడ్డి, ఆలయ ఈవో పాండురంగారెడ్డిలకు అందజేశారు.దాతకు ప్రత్యేక పూజలు జరిపించి తీర్థప్రసాదాలు, స్వామివారి శేషవస్త్రం అందజేశారు.ం

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంనకు విరాళం



బనగానపల్లె సెప్టెంబర్ 28, వార్త సాక్ష్యం

మండలం లోని నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు కడప జిల్లా, ఖాజీపేట మండలం, రంగాపురం గ్రామ వాస్తవ్యులు పట్టు పోగుల చంద్రయ్య వారి ధర్మపత్ని చౌడమ్మ వారి కుమారుడు బాబు వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 50,201/- రూ" చందాను ఆలయ డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందచేశారు.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



## ఇళ్ల స్థలాల మంజూరు కై ఆర్డీఓ కు దివ్యాంగుల వినతి



బనగానపల్లె, సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం

బనగానపల్లె డివిజన్లోని అర్హులైన దివ్యాంగులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆర్డీవో నరేంద్ర నాథ్ రెడ్డికి నంద్యాల జిల్లా దివ్యాంగ జేఏసీ అధ్యక్షుడు అందనం దేవరాజు నేతృత్వంలో ఎమ్మార్వో కార్యాలయం లో ఆయనను కలవడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా దివ్యాంగులకు సరియైన ఇళ్ల స్థలాలు లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆయనకు దివ్యాంగుల చేసి బృందం వినిపించుకోవడం జరిగింది ఆర్డిఓ గారు సానుకూలంగా స్పందించి అర్హులైన దివ్యాంగులందరికీ న్యాయం చేస్తానని ముఖ్యంగా కూలింగ్ మండలంలో దివ్యాంగులకు ఖాళీ స్థలంలో దివ్యాంగుల కాలనీ ఏర్పాటుకు కూడా ప్రయత్నం చేస్తానని ఆర్డిఓ గారు దివ్యాంగుల జేఏసికి హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగ చేసి ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ జిల్లా ప్రచార కార్యదర్శి శ్రీనివాసులు కొలిమిగుండ్ల కోవెలకుంట్ల బనగానపల్లె ఉయ్యాలవాడ మండల దివ్యాంగ అధ్యక్షులు సుబ్బరాయుడు పుల్లన్న అజీజ్ భాష మద్దిలేటి ఇతర దివ్యాంగులు పాల్గొన్నారు.

## వైభవంగా ఉమామహేశ్వరుల పల్లకి సేవ మహోత్సవం



బనగానపల్లె , సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం

మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో పల్లకి సేవ మహోత్సవం వైభవంగా జరిగింది సోమవారం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో,ఉమామహేశ్వరుల ఉత్సవ విగ్రహాలకు ప్రదోషకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామిఅమ్మవార్లను పల్లకి లో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఉమామహేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆలయ కార్యనిర్వణ అధికారి పాండురంగారెడ్డి, ఆలయ చైర్మన్ బండి మౌళీశ్వరరెడ్డి ,పాతపాడు మాజీ సర్పంచ్ బెడదల మహేశ్వర రెడ్డి , సభ్యులు భరతుడు, జె.సురేష్, మల్లేష్ రెడ్డి, మహేష్ రెడ్డి, భక్తులు, అర్చకులు ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కండ్లకు గంతలు కట్టుకుని 12వ రోజు వీఆర్ఏల నిరసన



బనగానపల్లె, సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వీఆర్ఏలు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. సోమవారం వీఆర్ఏల నిరసన 12వ రోజుకు చేరుకుంది. వీఆర్ఏలు నిరసన చేస్తున్న సమయంలో ఆర్డీఓ నరేంద్రనాథ్ రెడ్డి, తహసీల్దార్ చంద్ర శేఖర్ సమ్మె శిబిరం వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు తమ సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డిఓ నరేంద్ర నాథ్ రెడ్డికి అందజేశారు. ఆర్డీఓ నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ వీఆర్ఏలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు, డిమాండ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీఆర్ఏలు కండ్లకు గంతలు కట్టుకుని వినూత్న రీతిలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వీఆర్ఏలు తెలంగాణ తరహాలో పే స్కేలు అమలు చేయాలని, వీఆర్ఏలకు 70 శాతం ప్రమోషన్లు కల్పించాలని, నామినీ వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని,60ఏళ్లు పైబడిన వీఆర్ఏల కుటుంబ సభ్యులకు ఉద్యోగావకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం అధ్యక్షులు గౌస్‌పీరా, వైస్ ప్రెసిడెంట్ తలారి బాలుడు, నాయకులు తలారి సుబ్రహ్మణ్యం, కే. హరిబాబు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

# కూటమి పాలనలోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి- రాష్ట్ర మంత్రులు





బనగానపల్లె, సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం

కూటమి పాలనలోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ లు పేర్కొన్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ముస్లిం మైనార్టీల కోసం రూ 2.60 కోట్లతో అత్యాధునిక వసతులతో నిర్మించిన షాది ఖానా భవనాన్ని మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి ఎన్.ఎం.డి ఫరూక్ లు ప్రారంభించారు. ప్రభుత్వ నిధులు రూ. 1 కోటితో పాటు, మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సొంత నిధులు రూ 1.60 కోట్లు వెచ్చించి నూతన షాది ఖానా భవనాన్ని నిర్మించారు .మరో రూ. 18 లక్షల మంత్రి బీసీ సొంత నిధులతో వంట పాత్రలు, షామియానాకు ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**అభివృద్ధి చేసే వారిని ఆదరించండి- మంత్రి బీసీ**

అభివృద్ధి చేసే వారిని ఆదరించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, న్యాయ మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ లు షాదీ ఖానాను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి కూటమిపాలనలో అభివృద్ధి సాధ్యమన్నారు. వైసిపి ఐదు సంవత్సరాల పాలనలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. టిడిపి పాలనలో మంజూరైన అభివృద్ధి పనులను వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అడ్డుకుందన్నారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఐదు సంవత్సరాలు ఎలాంటి అభివృద్ధి చేయకుండా కక్ష సాధింపు, అక్రమ కేసులు తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు .అభివృద్ధి చేసేవారిని ప్రజలు ఆదరించాలని కోరారు. బనగానపల్లె ముస్లింలంటే తనకు ఎంతో ప్రేమని వారికోసం రెండు కోట్ల 60 లక్షలతో షాదిఖాన నిర్మించినట్లు తెలిపారు. పట్టణంలో నవాబుల కాలంలో 80 సంవత్సరాల క్రితం వేసిన డ్రైనేజీ కాలువలు శిథిలావస్థకు చేరుకొని మురుగునీరు వెళ్ళక ప్రజలు దోమల బాధతో, దుర్వాసనతో ఇబ్బందులు పడుతుంటే 90 కోట్ల రూపాయలతో పట్టణంలో అండర్ డ్రైనేజీ కాలువలు, సిసి రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

**టిడిపి పాలనలోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి గుర్తింపు ఎన్ఎండి ఫరూక్**

టిడిపి ప్రభుత్వం 1983లో అధికారంలోకి వచ్చిన తర్వాతనే ముస్లిం మైనార్టీలకు షాదిఖానాలు, మసీదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు న్యాయ మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. టిడిపి పాలనలో ముస్లింల రక్షణ, గుర్తింపు ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు .మైనార్టీలు టిడిపి ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో బనగానపల్లె నవాబ్ వంశీయులు మీర్ ఫజల్ అలీ ఖాన్, ప్రభుత్వ ఖాజీ సయ్యద్ అబ్దుల్ హుస్సేన్ ఖాద్రి, ఎన్ఎండి ఫయాజ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి, పట్టణ మాజీ ఉపసర్పంచ్ బురానుద్దీన్, భానుముక్కల సహకార సంఘం అధ్యక్షులు అత్తార్ అబ్దుల్ కలాం, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు ,టిడిపి మైనార్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు రాయలసీమ సలాం, టిడిపి నాయకులు అత్తార్ అను, అల్తాఫ్ హుస్సేన్, సయ్యద్ హుస్సేన్ నియాజీ, సంఘం హోటల్ హైదర్, పంచాయతి రాజ్ డిఇ నాగ శ్రీనివాసులు, ఎంపీడీవో నాగరాజు, గ్రామపంచాయతీ ఈవో మురళీమోహన్, ముస్లిం మత పెద్దలు, ముస్లిం మైనార్టీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా,జాషువా 131వ జయంతి వేడుకలు



ఆత్మకూరు సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల,లో తెలుగు శాఖ ఆధ్వర్యంలో విశ్వకవి గుర్రం జాషువా 131వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు అధ్యాపకులు యస్. విద్యాసాగర్ అధ్యక్షత వహించారు. ముందుగా గుర్రం జాషువ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ గుర్రం జాషువా తన రచనల ద్వారా సమాజంలో నెలకొన్న కుల, ఆర్థిక అసమానతలను ఎత్తిచూపారని తెలిపారు.తన సాహిత్యంలో మానవత్వం, ప్రేమ, దయ, సమానత్వం, యుద్ధ వ్యతిరేకత వంటి విలువలను ప్రతిబింబించారని పేర్కొన్నారు. జాషువా తన జీవితంలో చిన్ననాటి నుంచి ఎన్నో అవమానాలు, కష్టాలను ఎదుర్కొన్నారని, తన జీవితానికి కులం పేదరికం ఇద్దరూ గురువులుగా నిలిచారని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ఎన్నో సామాజిక అడ్డంకులను అధిగమించి తెలుగు సాహిత్యానికి తనదైన శైలిలో విశిష్ట సేవలందించిన మహాకవిగా జాషువాను కొనియాడారు,జాషువా రచనలు సమాజంలో మానవతా విలువలను పెంపొందించడంతో పాటు, సమానత్వం మరియు సామాజిక న్యాయం పట్ల ప్రజల్లో చైతన్యాన్ని కలిగించాయని తెలిపారు. తెలుగు సాహిత్యంలో జాషువా చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ఇంగ్లీష్ అధ్యాపకులు ఎస్ జె.రవి ప్రకాష్ మాట్లాడుతూ గుర్రం జాషువా రచనలను విద్యార్థులందరూ తప్పక చదవలేను అని తెలియజేశారు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి పద్మావతి బాయ్ నేటి విద్యార్థులకు జాషువా ఆదర్శప్రాయుడు అని తెలియజేశారు ఈ కార్యక్రమం లో ఫిజిక్స్ అధ్యాపకులు మహమ్మద్, విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# నందికొట్కూరులో ఆర్ఎస్ఎఫ్ భగత్ సింగ్ 119జయంతి వేడుకలు




**- ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వేటూరి రంగస్వామి**

నందికొట్కూరు సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం

నందికొట్కూరు పట్టణంలో సోమవారం,ఆర్ఎస్ఎఫ్ కార్యాలయంలో ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వేటూరి రంగస్వామి ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో భగత్ సింగ్ త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితానీ అంకితం చేసి ధైర్యం, నిబద్ధత, త్యాగం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.భగత్ సింగ్ చిన్న వయసులోనే దేశం, సమాజం గురించి లోతుగా ఆలోచించి ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేశారని తెలిపారు.ఆయన జీవితాన్ని కేవలం చరిత్ర పాఠంగా కాకుండా, నేటి విద్యార్థులు ఆయన ఆలోచనలు, రచనలు, పోరాట స్ఫూర్తిని అధ్యయనం చేయాలని, అన్నారు. విద్యార్థుల్లో సామాజిక చైతన్యం, బాధ్యత, సమానత్వ భావన పెంపొందించడమే ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వేటూరి రంగస్వామి ప్రస్తుతం విద్యా ప్రయివేటికరణ, ప్రభుత్వ విద్యా సంస్థలకు నిధులు ఇవ్వకపోవడం, ఫీజు బకాయిలు పెండింగ్ ఇలా విద్యార్థులు ఎన్ని సమస్యలు ఎదుర్కొంటున్నరన్నారు.విద్యార్థులు తమ హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు భగత్ సింగ్ త్యాగాలను ప్రతి తరం గుర్తు చేసుకోవాలని, వారి జీవిత చరిత్రను యువతకు పరిచయం చేయడం ద్వారా దేశ స్వాతంత్ర్య పోరాట విలువలను భవిష్యత్ తరాలకు అందించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ నాయకులు ప్రవీణ్ ,రియాజ్ ,సాగర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జనగాం మున్సిపాలిటీలో నూతన స్వచ్ఛ ఆటోల ర్యాలీ



సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం :

జనగాం మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు నూతనంగా అందుబాటులోకి వచ్చిన స్వచ్ఛ ఆటోల ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన స్వచ్ఛ ఆటోలకు పూలమాలలు వేసి, స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా ర్యాలీ నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో ఇంటింటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా మున్సిపల్ సిబ్బందికి అందించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్, కడకంచి బాలమణి శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజశేఖర్ రెడ్డి కౌన్సిలర్లు, వార్డు అధికారులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొని నూతన స్వచ్ఛ ఆటోల ర్యాలీని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, పరిశుభ్రమైన జనగాం స్వచ్ఛ జనగాం"లక్ష్యంగా మున్సిపాలిటీ నిరంతరం పనిచేస్తోందని, ప్రజలు కూడా మున్సిపల్ సిబ్బందికి సహకరించి తమ ఇళ్లలోనే తడి, పొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోలకు అందించాలని కోరారు

# అంగన్వాడి కేంద్రలలో.. పోషక ఆహార వారోత్సవాలు పై బాలింతలకు గర్భవతులకు అవగాహన

- పౌష్టిక ఆహారం తీసుకోవడంతో బిడ్డ సురక్షితం
- కరివేన గ్రామంలో 1, 5, అంగన్వాడి కేంద్రాలలో పౌష్టిక ఆహారం తీసుకోవాలి
- అంగన్వాడి సూపర్వైజర్ జయలక్ష్మి

ఆత్మకూరు సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం



మండల పరిధిలోని కరివేన గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం కార్యక్రమంలో భాగంగా 1వ, అంగన్వాడి కేంద్రం టీచర్ నాగమ్మ 5వ అంగన్వాడీ టీచర్ ఆదిలక్ష్మి ల ఆధ్వర్యంలో జాతీయ పోషణ ఆహార మాసోత్సవ కార్యక్రమని కి సూపర్వైజర్ జయలక్ష్మి హాజరయ్యారు. అంగన్వాడి కేంద్రాంలో గర్భవతులకు బాలింతలకు, బాలకిషోరశీ కార్యక్రమాన్ని చేపట్టారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అంగన్వాడీ సూపర్వైజర్ జయలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం అందిస్తున్న చిన్న పిల్లలకు ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. పిల్లలకు అన్నం పెట్టేముందు నిర్వాహకులు చేతులు శుభ్రంగా కడుక్కొని పిల్లల చేతులను కూడా శుభ్రంగా కడిగి ఆహారం ఇవ్వాలి అన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల మహిళలతోపాటు చిన్నారులు కూడా ఆరోగ్యంగా ఉంటారు అన్నారు. ఆరోగ్యకరమైన పౌష్టికాహారం అంగన్వాడి కేంద్రాలకు సాధ్యం అన్నారు. తాజాగా వేడిగా వండిన ఆహారాన్ని పిల్లలకు ఇవ్వాలి అన్నారు. వంటలు చేస్తున్న సమయంలో వంటగది శుభ్రం చేసుకుని తాజా కూరగాయలతో పాటు కూరగాయలు కడిగి వంటలు చేయాలి అన్నారు. అలాగే మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మహిళలకు వివరించారు. కార్యక్రమంలో మహిళా పోలీసు నాగలక్ష్మి, ఆశా కార్యకర్త సరళమ్మ , బాలింతలు గర్భవతి మహిళలు, చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# రహమత్ నగర్ అంగన్వాడి కేంద్రంలో... పౌష్టిక మాసోత్సవ కార్యక్రమం





- మునగ ఆకుతోనే అధిక పౌష్టిక ఆహార లాభాలు
- అంగన్వాడి టీచర్ బి. విజయలక్ష్మి
- బాలింతలు గర్భవతులు తప్పనిసరిగా ఆరోగ్య సూత్రాలు పాటించాలి
- అంగన్వాడి కేంద్రంలో మహిళలకు శ్రీమంతం వేడుకలు
- ఆరోగ్యశాఖ ఆశ కార్యకర్త శాంతి ఆధ్వర్యంలో పౌష్టికాహారం పై అవగాహన

ఆత్మకూరు సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం

పట్టణంలోని రహమత్ నగర్ లఅంగన్వాడి కేంద్రంలో పౌష్టిక ఆహారం మాసోత్సవ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు ముందుగా బాలింతలకు గర్భవతులకు ఆరోగ్యశాఖ ఆశ కార్యకర్త శాంతి ఆధ్వర్యంలో శ్రీమంతం వేడుకలు నిర్వహించారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో అంగన్వాడి కార్యకర్త బి. విజయలక్ష్మి ఆశా వర్కర్లు, శాంతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో అందించే పౌష్టిక ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు మునగ ఆకులో ఎన్నో పౌష్టిక ఆహార ఉపయోగాలు ఉన్నాయని వివరించారు చిన్నపిల్లల్ని మూడు సంవత్సరాల నుంచి ఏడు సంవత్సరాల వరకు ఫ్రీ స్కూళ్ల ద్వారా చదువులు నేర్పించే విధంగా అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయని తెలియజేశారు పలువురు సీనియర్ మహిళలకు అంగన్వాడి కేంద్రంలో ఘనంగా సన్మానించి ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బాలింతలకు గర్భవతులకు అందించిన సేవల గురించి ఆశా కార్యకర్త శాంతి ఆరోగ్య సూత్రాల గురించి మహిళలకు చిన్నారులకు సూచించారు ఈ కార్యక్రమానికి వార్డులో పలువురు కూటమి నాయకుల తో మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో అందించే పౌష్టిక ఆహారాల పై వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు బి. విజయలక్ష్మి ఆశవర్కర్స్., జ్యోతి, లింగమ్మ వార్డు ఇంచార్జ్ లు.. రఫీక్, జాబివుల్లా తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వివాహ వేడుకలకు ఆర్థిక సహాయం

- ప్రజాసేవలో ముందుకు ఆర్థిక స్తోమత లేని నిరుపేద కుటుంబాలకు అండ
- మైనార్టీ కుటుంబానికి ఆపద్బాంధవుడిగా నిత్యవసర సరుకులు పంపిణీ
- ఆత్మకూరు ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి సామాజిక వేత ఆకుల సలాం భాష

ఆత్మకూరు సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం



మైనార్టీ కుటుంబంలో పేదరికంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ కుటుంబానికి వివాహ వేడుకలకు ఆర్థిక సహాయం అందిస్తూ నిత్యవసర సరుకులు పంపిణీ చేసేందుకు నేనున్నానంటూ ప్రజా సేవకుడు పేద ప్రజల ఆపద్బాంధవుడు ఆత్మకూరు ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి సామాజికవేత ఆకుల సలాం భాష సోమవారం పట్టణంలోని ఓ మైనార్టీ నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు ఆర్థిక స్థోమత లేని నిరుపేద కుటుంబాలకు ఎల్లవేళలా సహాయం అందిస్తూ ఆపద్బాంధవుడిగా ప్రజాసేవలో ముందుకు దూసుకెళ్తున్నాడు ఆకుల సలాం భాష సేవలకు పలువురు ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు పేదరికంతో నలుగుతున్న ఎన్నో కుటుంబాలకు మానవత దృక్పథంతో తమ వంతు సహాయం చేస్తూ పేద ప్రజలకు ఆపద్బాంధవుడిగా అండగా ఉంటానని భరోసా కల్పిస్తున్నాడు ఆత్మకూరు ప్రాంతంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలంటే ముందుగా గుర్తుకు వచ్చేది ఆకుల సలాం భాష సేవలే అని చెప్పవచ్చు ఇటీవల కాలంలో ఆత్మకూరు పట్టణంలో వినాయక నిమజ్జనం వేడుకల్లో రోడ్డు ప్రమాదంలో గాయపడిన కొన్ని కుటుంబాలకు ఆరోగ్యం చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించడం ఆ దేవుడిచ్చిన గొప్ప వరమని చెప్పవచ్చు ఆకుల సలాం భాష చేస్తున్న సేవలకు ఆర్థిక సహాయానికి ఆత్మకూరు ప్రాంత ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలు చూస్తుంటే ఆకుల సలాం భాషకు ఉన్న మంచితనానికి మానవత్వానికి, మరెవ్వరు సాటి లేరని చెప్పవచ్చు కరువు కాలంలో పేదరికనికి వివాహ వేడుకలకు ఆర్థిక సహాయం అందించి నిత్యవసర సరుకులు అందజేసిన ఆకుల సలాం భాష సేవలకు ప్రజలు పెద్ద ఎత్తున ప్రశంశాలు కురిపించారు.

# పేద ప్రజలకు వరం సీఎం సహాయనిధి

- శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

ఆత్మకూరు సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం

పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఒక వరం అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. సోమవారం పట్టణము లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 39 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 26 లక్షల విలువగల చెక్కులను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం అందుతుందని అన్నారు.



## భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్



సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో భారీ నిరసన ర్యాలీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ ) ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ నిరసన ర్యాలీలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నగరంలోని ఇందిరా గాంధీ విగ్రహం నుండి ప్రారంభమైన ఈ భారీ నిరసన ర్యాలీ ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ అజారుద్దీన్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల ను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

-జిల్లా ఇంచార్జీ కలెక్టర్ భాస్కర్ రావు.



సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ కలెక్టర్,రెవెన్యూ అదనపు కలెక్ట ర్ వెంకా రెడ్డి తో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 83 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చినదరఖాస్తుల ను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూశాఖ 53,సర్వే ల్యాండ్స్ 9,డి ఆర్డిఎ 5,మున్సిపా లిటీ 5 సివిల్ సప్లై 2, వ్యవసాయ ఇరిగేషన్,ఉపాధి కల్పన, వైద్య ఆరోగ్య, ఎక్సజ్, మత్య, యంపి డి ఓ,హోసింగ్ శాఖలకు ఒక్కొక టి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తు లు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లేకుండా ఎప్పటికపుడు డిస్పోస్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ,డిప్యూటీ కలె క్టర్ కృతిక,జెడ్పీ సీఈఓ శోభా రాణి,జిల్లా గ్రామీణా అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,హౌసింగ్ పీడీ అలివేలు,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన జిల్లా ఎస్పీ



సెప్టెంబర్ 28 వార్త సాక్ష్యం

జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం లోనిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యా దవ్ ప్రజల నుంచి అర్జీలు స్వీక రించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీకి నేరు గా వివరించారు. ప్రజలుఅందించి న అర్జీలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీ లించి,సంబంధిత పోలీసుఅధికా రులతో మాట్లాడి సమస్యల పరి ష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును చట్టపరిధిలో, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పరిశీలించి పరిష్కరించాలనిఅధి కారులకు సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం కలిగేలా వారి సమస్యలపై త్వరి తగతిన స్పందించాలని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను పోలీ స్ అధికారుల దృష్టికి తీసుకువ చ్చేందుకు ప్రజావాణి కార్యక్రమా న్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటుంది. అని జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ IPS తెలిపారు.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
మంగళవారం 29 సెప్టెంబర్ 2026

# బిజినెస్

## చివరి నిమిషంలో బ్యాంకుల సమ్మె వాయిదా- యథావిధిగా కార్యకలాపాలు




దేశవ్యాప్తంగా సోమవారం నుంచి మూడు రోజుల పాటు జరగాల్సిన బ్యాంకు ఉద్యోగుల సమ్మె చివరి నిమిషంలో వాయిదా పడింది. దీంతో వినియోగ దారులకు పెద్ద ఊరట లభించింది. ఆదివారం రాత్రి ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ)తో యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) జరిపిన చర్చలు సఫలం కావడం తో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులన్నీ యథావిధిగా పనిచేస్తాయని యూనియన్ ప్రకటించింది. వారానికి ఐదు రోజుల పని దినాల డిమాండ్‌పై చర్చించేందుకు వెంటనే ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయడానికి ఐబీఏ అంగీక రించింది. ప్రస్తుతం నెలకు రెండు, నాలుగో శనివా రాలు మాత్రమే బ్యాంకులకు సెలవులు ఉన్నాయి. కొత్త కమిటీ అన్ని ప్రత్యామ్నాయాలను పరిశీలించి, ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొంటుందని యూఎఫ్‌బీయూ ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో పాటు ఇతర పెండింగ్ అంశాలపై కూడా చర్చలు జరపనున్నట్లు వెల్లడించింది.

**-అక్టోబర్ 2న 'నో యూపీఐ డే'**

ఇదిలావుండగా, మొబైల్ రిటైలర్లు మరో నిరసనకు సిద్ధమవుతున్నారు. రూ. 2,000కు మించిన మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఛార్జీ (ఎండీఆర్) విధించడాన్ని వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్ (ఏఐఎంఆర్ఏ) అక్టోబర్ 2న 'నో యూపీఐ డే'కు పిలుపునిచ్చింది. ఆ రోజు మొబైల్ దుకాణాల్లో యూపీఐ చెల్లింపులు స్వీకరించకుండా క్యూఆర్ కోడ్‌లపై నల్ల వస్త్రం కప్పి నిరసన తెలుపుతామని పేర్కొంది. ఈ కొత్త ఛార్జీల వల్ల చిన్న రిటైలర్లపై నెలకు రూ. 2,000 నుంచి రూ. 12,000 వరకు భారం పడుతుందని ఏఐఎంఆర్ఏ ఆరోపించింది. అయితే, ఈ నిరసనలో తాము పాలుపంచుకో వడం లేదని అఖిల భారత వర్తక సమాఖ్య (సీఏఐటీ) స్పష్టం చేసింది. బ్యాంకు సమ్మె వాయిదా సానుకూల పరిణామం కాగా, యూపీఐ ఛార్జీల వ్యవహారం వ్యాపార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## మరింత పవర్‌ఫుల్ గా ట్రైబర్ కారు టర్బో వెర్షన్ విడుదల చేసిన రెనో



ఫ్రాన్స్ కు చెందిన ప్రముఖ కార్ల తయారీ సంస్థ రెనో, భారత మార్కెట్లో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ట్రైబర్ టర్బో వెర్షన్‌ను విడుదల చేసింది. తమ పాపులర్ 7-సీటర్ కాంపాక్ట్ ఎంపీవీ అయిన ట్రైబర్‌లో మరింత శక్తివంతమైన ఇంజిన్‌ను అందిస్తూ, ఈ కొత్త మోడల్‌ను లాంచ్ చేసింది. దీని ప్రారంభ ఎక్స్‌షోరూం ధర రూ. 7.84 లక్షలుగా, టాప్ వేరియంట్ ధర రూ. 8.99 లక్షలుగా కంపెనీ నిర్ణయించింది.

**-ఇంజిన్ మరియు పనితీరు**

రెనో ట్రైబర్ టర్బోలో కైగర్, డస్టర్ మోడళ్లలో ఉపయోగించిన 1.0-లీటర్, 3-సిలిండర్ "ఎ=10" టర్బో-పెట్రోల్ ఇంజిన్‌నే అమర్చారు. అయితే, ఇంజిన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో మార్పులు చేయడం ద్వారా ఇది 100 హ్రజూ పవర్‌తో పాటు 180 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది కైగర్, డస్టర్ వెర్షన్ల కంటే ఎక్కువ టార్క్ కావడం విశేషం. ఈ కారు కేవలం 10.8 సెకన్లలో 0 నుంచి 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ప్రస్తుతం ఇది 5-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో మాత్రమే అందుబాటులో ఉండగా, భవిష్యత్తులో CVT ఆటోమేటిక్ వేరియంట్‌ను కూడా తీసుకురానున్నట్లు తెలుస్తోంది.

## పండగ సీజన్‌కు ముందే షాక్: పెరగనున్న ఏసీ, టీవీ, ఫ్రిజ్‌ల ధరలు



పండగ సీజన్ ప్రారంభానికి ముందే వినియోగ దారులకు షాక్ తగలనుంది. ఏసీలు, ఎల్‌ఈడీ టీవీలు, వాషింగ్ మెషీన్లు, రిఫ్రిజిరేటర్ల వంటి గృహోప కరణాల ధరలు అక్టోబర్ 1 నుంచి పెరగనున్నాయి. ప్రముఖ కంపెనీలు 5 నుంచి 8 శాతం వరకు ధరలను పెంచేందుకు సిద్ధమయ్యాయి. ఈ ఏడాదిలో ఇలా ధరలు పెంచడం ఇది మూడోసారి కావడం గమనార్హం. రాగి, ఉక్కు, అల్యూమినియం వంటి ముడిసరుకుల ధరలు భారీగా పెరగడం, రవాణా ఖర్చులు అధికమవడం, పశ్చిమాసియా సంక్షోభం కారణంగా కరెన్సీ మారకం విలువలో వస్తున్న హెచ్చుతగ్గులే ఈ పెంపునకు ప్రధాన కారణాలని పరిశ్రమ వర్గాలు వివరిస్తున్నాయి. ఏసీల ధరలు 5 నుంచి 8 శాతం మేర పెరగనుండగా, టీవీలు, వాషింగ్ మెషిన్ల ధరలు 3-4 శాతం వరకు పెరగనున్నాయి. బ్లూస్టార్, గోద్రెజ్, హయర్, డైకిన్ వంటి సంస్థలు ఇప్పటికే ధరల పెంపును ప్రకటించాయి. ఎల్జీ, వోల్టాస్, హిటాచి బ్రాండ్ ఏసీలను విక్రయించే బాష్ హోమ్ కంఫర్ట్ కూడా సుమారు 5 శాతం ధరలను పెంచినట్లు తెలుస్తోంది. ముడిసరుకుల ధరల పెరుగుదల వల్లే ధరలు పెంచక తప్పడం లేదని బ్లూస్టార్ ఎండీ బి. త్యాగరాజన్ తెలిపారు. రాగి ధర గత ఏడాదితో పోలిస్తే భారీగా పెరిగిందని, అందుకే ఏసీల ధరలను 5 శాతం పెంచుతున్నామని హయర్ ఇండియా ప్రెసిడెంట్ ఎన్.ఎస్.సతీష్ వివరించారు. అయితే, డీలర్ల వద్ద పాత స్టాక్ ఒకటి, ఒకటిన్నర నెలల పాటు అందుబాటులో ఉండే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. దీంతో దీపావళి వరకు వినియోగ దారులకు కొంతమేర పాత ధరలకే ఉత్పత్తులు లభించవచ్చు. దీపావళి తర్వాత కొత్త ధరలు పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తాయని అంచనా వేస్తున్నారు.

## సచిన్‌తో పోలిక నాకొద్దు.. ఆయన ఒక లెజెండ్: కోహ్లీ




టీమిండియా స్టార్ బ్యాటర్, రన్ మెషీన్ విరాట్ కోహ్లీ తన పరుగుల దాహాన్ని కొనసాగిస్తున్నాడు. వెస్టిండీస్‌తో తిరువనంతపురంలో జరిగిన మొదటి వన్డేలో అద్భుత శతకంతో చెలరేగిన కోహ్లీ, భారత జట్టుకు ఘన విజయాన్ని అందించడమే కాకుండా.. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న రెండు ప్రధాన రికార్డులను బద్దలు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ కేవలం 88 బంతుల్లోనే 139 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్‌లో భాగంగా కోహ్లీ వన్డే క్రికెట్‌లో 15,000 పరుగుల మైలు రాయిని అందుకున్న రెండో బ్యాటర్‌గా చరిత్ర సృష్టించాడు. ఇంతకుముందు సచిన్ మాత్రమే ఈ ఘనత సాధించాడు. అయితే, కోహ్లీ కేవలం 303 ఇన్నింగ్స్‌లలోనే ఈ మార్కును చేరగా, సచిన్‌కు దీనికోసం 377 ఇన్నింగ్స్‌లు అవసరమయ్యాయి. అంటే.. సచిన్ కంటే 74 ఇన్నింగ్స్‌లు తక్కువ ఆడి ఈ రికార్డును కోహ్లీ సొంతం చేసుకోవడం విశేషం. ఇదే మ్యాచ్‌లో కోహ్లీ మరో అరుదైన రికార్డును కూడా అధిగమించాడు. భారత గడ్డపై వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా సచిన్ (6,976) పేరిట ఉన్న రికార్డును కోహ్లీ బ్రేక్ చేశాడు. ఈ మ్యాచ్‌తో కోహ్లీ స్వదేశంలో 7,006 పరుగులు పూర్తి చేసి అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఇది కోహ్లీకి వన్డేల్లో 55వ సెంచరీ కాగా, లిస్ట్-ఏ క్రికెట్‌లో 60వ శతకం. ఈ క్రమంలో లిస్ట్-ఏ సెంచరీల విషయంలోనూ సచిన్ రికార్డును సమం చేశాడు. మ్యాచ్ అనంతరం తన రికార్డులు, సచిన్‌తో పోలికలపై కోహ్లీ వినమ్రంగా స్పందించాడు. "నాకు సచిన్ పాజీ ఎప్పటికీ సచిన్ పాజీనే. అతను తన కాలంలో ఆటలో విప్లవాత్మక మార్పులు తెచ్చాడు. అది సంఖ్యలు, పోలికలకు అతీతమైన విషయం. ప్రజలపై అతను చూపిన ప్రభావం ఎప్పటికీ నిలిచిపోతుంది" అని వ్యాఖ్యానించాడు.

## టీమ్ బస్సు దిగుతూ జారిపడ్డ రోహిత్- కంగారుపడిన కోహ్లీ- వీడియో వైరల్!



టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మకు త్రుటిలో ప్రమాదం తప్పింది. వెస్టిండీస్‌తో తొలి వన్డే ముగిసిన అనంతరం హోటల్‌కు తిరిగి వస్తున్న సమయంలో టీమ్ బస్సు దిగుతూ హిట్‌మ్యాన్ కాలుజారి కింద పడ్డాడు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఘటన జరిగినప్పుడు సమీపంలోనే ఉన్న విరాట్ కోహ్లీ ఆందోళనగా స్పందించిన తీరు అందరి దృష్టిని ఆకర్షించింది. వివరాల్లోకి వెళితే. తిరువనం తపురం లో వెస్టిం డీస్‌పై 8 వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. నిన్న రాత్రి మ్యాచ్ ముగిశాక జట్టు హోటల్ కు చేరుకుంది. ఈ క్రమంలో బస్సు మెట్ల పై రోహిత్ శర్మ పట్టుతప్పి కింద పడిపోయాడు. వెంటనే అప్రమత్తమైన సహాయక సిబ్బంది, అక్కడే ఉన్న పోలీసులు అతడిని పైకి లేపారు. ఈ ఘటనలో రోహిత్‌కు ఎలాంటి గాయాలు కాలేదని సమాచారం. ఈ విషయంపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. కాగా, ఈ మ్యాచ్‌లో రోహిత్ 32 పరుగులు చేయగా, విరాట్ కోహ్లీ 139 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును గెలిపించాడు. ఇరు జట్ల మధ్య రెండోవన్డే సెప్టెంబర్ 30 నగువాహటిలోజరగనుంది.

# స్పోర్ట్స్

## ఆసియా క్రీడలు: ఒక్క బంతి కూడా పడకుండానే సెమీస్‌కు పాకిస్థాన్



ఆసియా క్రీడల పురుషుల క్రికెట్‌లో పాకిస్థాన్ జట్టు ఒక్క బంతి కూడా పడకుండానే సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. సోమవారం హాంగ్‌కాంగ్‌తో జరగాల్సిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌కు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం అడ్డుపడటంతో మ్యాచ్‌ను రద్దు చేశారు. దీంతో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో మెరుగైన స్థానంలో ఉన్న పాకిస్థాన్ నేరుగా సెమీస్‌కు అర్హత సాధించింది. నిషీన్‌లోని కోరోగి స్పోర్ట్స్ పార్క్‌లో ఈ మ్యాచ్ జరగాల్సి ఉండగా, భారీ వర్షం కారణంగా టాస్ కూడా వేయలేకపోయారు. మ్యాచ్ రద్దు కావడంతో పాకిస్థాన్ ముందంజ వేయగా, కనీసం పోటీపడే అవకాశం కూడా దక్కకుండా హాంగ్‌కాంగ్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. నేడు (మంగళవారం) బంగ్లాదేశ్, మలేషియా మధ్య జరిగే మరో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ విజేతతో పాకిస్థాన్ సెమీ ఫైనల్‌లో తలపడుతుంది. సాహిబ్జాదా ఫర్హాన్ నేతృత్వంలోని కొత్త పాకిస్థాన్ జట్టు ఈ టోర్నీలో ఫేవరెట్‌గా బరిలోకి దిగింది. ఈ టోర్నీ ఫార్మాట్ ప్రకారం, టాప్ సీడ్‌లుగా ఉన్న భారత్, శ్రీలంక, పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్లకు నేరుగా క్వార్టర్ ఫైనల్‌లో ప్రవేశం లభించింది. మిగిలిన జట్లు గ్రూప్ దశలో పోటీపడి నాకౌట్‌కు అర్హత సాధించాయి. ఇక సోమవారం జరగనున్న మరో క్వార్టర్ ఫైనల్‌లో భారత్, అఫ్ఘనిస్థాన్ జట్లు తలపడనున్నాయి. అయితే, ఈ మ్యాచ్‌కు కూడా వర్షం ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఒకవేళ ఈ మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దయితే, ర్యాంకింగ్స్ ఆధారంగా భారత్ సెమీ ఫైనల్‌కు చేరుకుంటుంది. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో భారత్ నంబర్ 1 స్థానంలో ఉండగా, అఫ్ఘనిస్థాన్ పదో స్థానంలో ఉంది. గతేడాది హాంగ్‌జౌలో జరిగిన ఆసియా క్రీడల ఫైనల్‌లో కూడా వర్షం కారణంగా మ్యాచ్ రద్దు కాగా, మెరుగైన సీడింగ్ ఆధారంగా భారత్ స్వర్ణ పతకాన్ని గెలుచుకున్న విషయం తెలిసిందే.

# అర్ధరాత్రి ఆలయంలో పెద్ద సౌండ్‌తో మ్యూజిక్ పోలీసులకు ఫిర్యాదు చేసిన అల్లు శిరీష్!



సినీ నటుడు అల్లు శిరీష్ శబ్ద కాలుష్యంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియా వేదికగా ఆయన ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. వినోభానగర్‌లోని ఓ ఆలయం నుంచి అర్ధరాత్రి వేళ కూడా పెద్ద శబ్దంతో సంగీతం వస్తుండటంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. తాను షేక్‌పేట్‌లోని అపర్ణా వన్ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్నానని, తమ నివాసానికి సమీపంలో ఉన్న వినోభానగర్ హనుమాన్ ఆలయంలో గత కొద్ది రోజులుగా రాత్రి 2, 3 గంటల వరకు కూడా పెద్ద శబ్దంతో సంగీతం పెడుతున్నారని అల్లు శిరీష్ తన 'ఎక్స్' పోస్టులో ఆరోపించారు. ఇందుకు సంబంధించిన ఓ వీడియోను కూడా ఆయన షేర్ చేశారు. ఈ సమస్యపై తాను ఇప్పటికే ఫిల్మ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని శిరీష్ తెలిపారు. అయితే, గణేష్ నిమజ్జనం వరకు సర్దుకుపోవాలని వారు సూచించినట్లు చెప్పారు. పండుగ ముగిసినప్పటికీ శబ్దాలు ఆగకపోవడంతో మరోసారి ఫిర్యాదు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పెద్ద శబ్దాల వల్ల తమ సొసైటీలోని వృద్ధులు, పిల్లలు, ఉద్యోగాలకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని, దయచేసి ఈ విషయంపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ సిటీ పోలీసులను ఆయన కోరారు.



## సూర్యతో సినిమాపై నోరు విప్పిన రాజమౌళి

ప్రపంచవ్యాప్తంగా తెలుగు సినిమా ఖ్యాతిని చాటిన దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, విలక్షణ నటుడు సూర్య కాంబినేషన్‌లో సినిమా వస్తే చూడాలని అభిమానులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి కాంబోపై రాజమౌళి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి. సూర్యతో సినిమా చేస్తే అది కచ్చితంగా చాలా ప్రత్యేకంగా (స్పెషల్) ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఆ విషయం గురించి మాట్లాడటానికి ఇది సరైన సమయం కాదని సున్నితంగా దాటవేశారు.ఇటీవల మలయాళ నటుడు ఫహాద్ ఫాసిల్ నటించిన 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' అనే సినిమా ప్రీ-రిలీజ్ వేడుకకు రాజమౌళి, సూర్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నకు రాజమౌళి సమాధానవి ిచ్చారు. "మీరు ఈ ప్రశ్న అడుగుతారని ఊహించే ఇక్కడికి వచ్చాను. దానికి సమాధానం కూడా సిద్ధం చేసుకున్నాను. కానీ, మనం ఇక్కడికి వచ్చింది 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' సినిమాను ప్రమోట్ చేయడానికి. ఇప్పుడు నేను, సూర్య సినిమా గురించి మాట్లాడితే, అదే హెడ్‌లైన్ అవుతుంది. అసలు సినిమా పక్కకు వెళ్లిపోతుంది. అది సరికాదు" అని అన్నారు.అదే సమయంలో అభిమానులకు భరోసా ఇస్తూ.. "మేమిద్దరం కలిసి ఎప్పుడు సినిమా చేసినా, అది కచ్చితంగా చాలా ప్రత్యేకంగా ఉంటుంది" అని చెప్పడంతో సూర్య అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. అంతటితో ఆగకుండా సూర్యను రాజమౌళి అభినందనలతో ముంచెత్తారు. ఇటీవల 'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్' వంటి చిత్రాలతో వరుస విజయాలు సాధించడం 'డబుల్ ధమాకా' అని ప్రశంసించారు. అలాగే, జితూ మాధవన్ దర్శకత్వంలో సూర్య నటిస్తున్న 'సీన్' సినిమా ప్రచార చిత్రాలు కూడా అద్భుతంగా ఉన్నాయని కితాబిచ్చారు.గతంలో రాజమౌళి దర్శకత్వంలో నటించే ఒక అవకాశాన్ని తాను కోల్పోయానని, ఆయనతో కలిసి పనిచేయాలని ఉందని పలు ఇంటర్వ్యూలలో సూర్య స్వయంగా చెప్పిన విషయం తెలిసిందే.



# 'షాక్' (నెట్ ఫ్లిక్స్) సిరీస్ రివ్యూ!



పరిణీతి చోప్రా ప్రధానమైన పాత్రను పోషించిన వెబ్ సిరీస్ 'షాక్: ట్రస్ట్ నో వన్'. స్వప్న మల్హోత్రా – సిద్ధార్థ్ మల్హోత్రా సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమాకి, రెన్సిల్ డిసిల్వా దర్శకత్వం వహించాడు. హిందీలో రూపొందిన ఈ సిరీస్, తెలుగుతో పాటు ఇతర భాషల్లోను ఈ నెల 24వ తేదీ నుంచి 'నెట్ ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతోంది. మిస్టరీ థ్రిల్లర్ జోనర్లో రూపొందిన ఈ సిరీస్ కథేమిటనేది ఇప్పుడు చూద్దాం. అన్విత (పరిణీతి చోప్రా) .. అలోక్ (తాహిర్ రాజ్ భాసిన్) భార్యాభర్తలు. 'సిమ్లా'లో వాళ్ల లైఫ్ హ్యాపీగా సాగిపోతూ ఉంటుంది. అక్కడి హాస్పిటల్లో 'భాస్కర్' (సుమిత్ వ్యాస్) డాక్టర్ గా పనిచేస్తూ ఉంటాడు. ఆయన భార్య శ్రేయ (హర్లీన్ సేథీ) ఇద్దరూ కూడా అలోక్ ఫ్యామిలీకి స్నేహితులుగా ఉంటారు. అన్వితకి నెలలు నిండటంతో, భాస్కర్ హాస్పిటల్లోనే చేరుస్తారు. అక్కడే ఆమె ఒక పాపకి జన్మమిస్తుంది. ఆ పాపకి 'అపేక్ష' అనే పేరు అనుకుంటారు. అయితే ఊహించని విధంగా హాస్పిటల్ నుంచి 'అపేక్ష' మాయమవుతుంది. హాస్పిటల్ కి సంబంధం లేని ఒక లేడీ, నర్స్ వేషంలో వచ్చి పాపని తీసుకెళ్లిపోయిందనే విషయాన్ని తెలుసుకుంటారు. కాకపోతే ఒక వైపున సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో, ఆమె ఎవరనేది కనుక్కోలేకపోతారు. అలా ఎనిమిదేళ్లు గడిచిపోతాయి. అన్విత – అలోక్ దంపతులకు 'సిద్ధి' అనే మరో పాప పుడుతుంది. అయినా అన్విత మాత్రం 'అపేక్ష'ను మరిచిపోలేకపోతుంది. తన కూతురు బ్రతికే ఉందనీ, తన ఆచూకీ తప్పకుండా తెలుస్తుందనే నమ్మకంతో ఉంటుంది. ఈ నేపథ్యంలో అన్విత అత్తగారు 'మాధురి' తరచూ ఒక మాంత్రికుడిని కలుస్తూ ఉంటుంది. అతనితో క్షుద్రపూజలు చేయిస్తూ ఉంటుంది. అపేక్ష నష్ట జాతకురాలు కావడం వలన, ఆ పాప తిరిగొస్తే తన కొడుక్కి ప్రమాదని భావించి ఆమె అలా చేయిస్తూ ఉంటుంది. ఇక భాస్కర్ కి తెలియకుండా శ్రేయ, అన్వితకి తెలియకుండా అలోక్ రహస్యంగా కలుసుకుంటూ ఉంటారు. అక్రమసంబంధాన్ని కొనసాగిస్తూ ఉంటారు. నందిని అనే ఒక పాపను ఒక శరణాలయంలో ఉంచి చదివిస్తూ ఉంటుంది శ్రేయ. ఇలాంటి పరిస్థితులలోనే కొత్తగా సిమ్లాకి గౌరవ్ – సాక్షి దంపతులు వస్తారు. వాళ్ల పాప 'రియా'ను చూడగానే, అన్వితకి ఆ పాప తన కూతురు అపేక్ష కావొచ్చనే అనుమానం కలుగుతుంది. అప్పటి నుంచి వాళ్లను సందేహించడం మొదలు పెడుతుంది. ఇదే విషయాన్నిపోలీస్ ఆఫీసర్ 'ఖురానా'తో చెబుతుంది. దాంతో అతను కూడా వాళ్లపై ఒక కన్నేసి ఉంచుతాడు. అన్విత బిడ్డను కిడ్నాప్ చేసింది ఎవరు? అందుకు గల కారణం ఏమిటి? తన బిడ్డ కోసం ఆమె చేసే పోరాటం ఫలిస్తుందా? అనేది మిగతా కథ.

ఇది ఒక తల్లి కథ .. హాస్పిటల్ నుంచి కిడ్నాప్ చేయబడిన తన కూతురు తన దగ్గరికి తప్పకుండా తిరిగొస్తుందని నమ్మిన ఒక తల్లి కన్నీటి కథ. తన మానసిక స్థితి సరిగ్గా లేదని జనమంతా చెప్పుకుంటున్నా పట్టించు కోకుండా, తన కూతురు కోసం ఎనిమిదేళ్లుగా అన్వేషణ కొనసాగిస్తూ ఆవేదనతో చేసే ప్రయాణం కథ ఇది. తల్లీకూతుళ్ల ఎమోషన్స్ ప్రధానంగా దర్శకుడు రాసుకున్న ఈ కథలో, అక్కడక్కడా రొమాన్స్ టచ్ ఇస్తూ వెళ్లారు.ఈ కథలో అన్విత – అలోక్ దంపతులు, భాస్కర్ – శ్రేయ దంపతులు, గౌరవ్ – సాక్షి దంపతులు ప్రధానమైన పాత్రలుగా కనిపిస్తారు. ఈ మూడు జంటలను కలుపుతూ వెళ్లిన కథ, మొదటి నుంచి చివరివరకూ చాలా ఆసక్తికరంగా సాగుతుంది. ఆడియన్స్ గెస్ చేయలేని విధంగా కథ అనేక మలుపులు తీసుకుంటూ ముందుకు వెళుతుంది. ఇక అన్విత అత్తగారు చేయించే క్షుద్రపూజలు ఈ కథ పట్ల మరింత కుతూహలం పెరగడానికి కారణమవుతుంది. ప్రధానమైన పాత్రలను కలుపుకుంటూ సాగే కీలకమైన పాత్రగా పోలీస్ ఆఫీసర్ 'ఖురానా' కనిపిస్తాడు. ఎలాంటి టెస్టులు లేకుండానే ఒక తల్లి, పసికందుగా ఉన్నప్పుడు తప్పిపోయిన తన కూతురును గుర్తించగలదని భావించిన ఆయన, ఆమెకి పూర్తి అండగా నిలబడటం ఈ కథకు మరింత బలాన్ని ఇస్తుంది. మొత్తం 7 ఎపిసోడ్స్ లో ప్రతి ఎపిసోడ్ కూడా చాలా ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తుంది. ఎక్కడా ఏ ఎపిసోడ్ బలహీనపడినట్టుగా అనిపించదు. ప్రతి ఎపిసోడ్ బ్యాంగ్ ఆ తరువాత ఎపిసోడ్ పై ఉత్కంఠను పెంచుతుంది. ఇక ప్రతి పాత్రను మలిచిన విధానం ఆకట్టుకుంటుంది. ఆ పాత్రలను ఎత్తుకున్న తీరు .. చివరివరకూ నడిపించిన తీరు చాలా సహజంగా అనిపిస్తుంది. ప్రీ క్లైమాక్స్ .. క్లైమాక్స్ కథను మరింత పట్టుగా .. పకడ్బందీగా పరుగులు తీయించాయి. ఈ సమయంలో చోటుచేసుకునే ట్విస్టులు కదలనీయకుండా చేస్తాయి. కథ .. కథనం ఈ సిరీస్ ను బలంగా నిలబెడతాయి. నిర్మాణ విలువలు ఈ సిరీస్ భారీతనాన్ని నిలబెడతాయి. ఫొటోగ్రఫీ .. నేపథ్య సంగీతం .. ఎడిటింగ్ చాలా నీట్ గా సాగుతాయి. ఆశలు .. వ్యామోహాలు జీవితాన్ని ఏ దిశగా తీసుకుని వెళతాయి? మూఢనమ్మకాలు జీవితంలో ఎలాంటి కల్లోలాన్ని సృష్టిస్తాయి? ప్రతీకారం వలన చివరికి సాధించేదేముంటుంది? అనే విషయాలను ఈ కథలో ఆవిష్కరిస్తూ వెళ్లిన తీరు ఆకట్టుకుంటుంది. ఒక తల్లి తన బిడ్డ కోసం ఎవరితోనైనా పోరాడుతుంది. ఎంతకాలమైనా పోరాడుతుంది అనే సందేశం ఆడియన్స్ కి కనెక్ట్ అవుతుంది. ఒకటిరెండు చోట్ల కాస్త అభ్యంతర కరమైన సన్నివేశాలు ఉన్నాయి. వాటిని పక్కన పెట్టి చూస్తే, ఈ మధ్య కాలంలో వచ్చిన ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ లలో ఒకటిగానే ఇది మిగిలిపోతుంది.

PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.